RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 31 మార్చి 2025 quicktodaynews.com 2

# ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి




**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్‌వీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి**

**ఆర్‌వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**

**ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్**

**పీర్జాదిగూడ, మార్చి 30 (క్విక్ టుడే న్యూస్):** వేసవి కాలంలో తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నామని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్‌వీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి అన్నారు. ఆదివారం ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని మేడిపల్లిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా, పోలీస్ స్టేషన్‌కు సమీపంలో చలివేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్లుగా ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి పీర్జాదిగూడ ప్రజలకు దాహాన్ని తీర్చడమే కాకుండా ఆర్‌వీ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తుంగతుర్తి రవిని అభినందిస్తున్నానని అన్నారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. మానవసేవే మాధవ సేవగా భావించి ఆర్ వి ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం ఉగాది రోజున చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఆర్.వి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, మేడిపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల కేశవనాథంగౌడ కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



